సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
అన్నమయ్య
శనివారం 12 ఏప్రిల్ 2025 : పేజీలు 8



## నేడు రాజంపేట, రైల్వే కోడూరులో ఇంచార్జి మంత్రి పర్యటన,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** నేడు అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి రాజంపేట మరియు రైల్వే కోడూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారని, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం ఉన్నట్లు టిడిపి వర్గాలు తెలియజేసాయి. మధ్యాహ్నం రెండు నుండి నాలుగు గంటల వరకు రాజంపేటలో, తర్వాత రైల్వే కోడూరులో కార్యక్రమం ఉంటుంది.జిల్లా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత రాజంపేట రైల్వే కోడూరు ప్రాంతాలలో పర్యటిస్తున్న ఇన్చార్జిమంత్రికి టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు.







# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**-శ్రీవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి దంపతులు**

**-వేలాదిగా హాజరైన భక్తులు**

**- భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ**



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్స వాన్ని తన్మయత్వంతో తిలకించారు. రాములవారి కల్యాణానికి సంబంధించి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా మిగతా 2లో

## అర్హులైన పేద మైనార్టీలందరికీ ప్రభుత్వ పథకాలు

**-ఈద్గాలో నీటి సమస్య పరిష్కరించిన మంత్రి**

**-ఈద్గాకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు**

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద మైనార్టీలందరికీ రేషన్ కార్డులు, ఇల్లు, పెన్షన్ లు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణం పాత రాయచోటిలోని పాత ఈద్గా నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరుకు మోటార్ బిగించి ఈద్గాలో నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజక వర్గాలలో కెల్లా రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువ మంది మైనార్టీ సోదరులు నివసిస్తున్నారని ఇలాంటి మన రాయచోటి నియోజకవర్గంలోని మైనార్టీలందరికీ ప్రభుత్వపరంగా అందాల్సిన పథకాలన్నీ వారి ముంగిటకు తీసుకెళ్లి మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుం దన్నారు. అతి పురాతనమైన ఈద్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటా మన్నారు. రాయచోటి పట్టణంలో 75 నుంచి 80 శాతం మంది ముస్లింలు మిగతా 2లో

## మైలపల్లి రాచపల్లిలో ముగ్గురు చిన్నారులు మృతి

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాచపల్లి గ్రామంలో ఆడుతూ పాడుతూ తిరగాల్సిన వయసులో చిన్నారులు మృత్యువాత పడటం ఆ గ్రామంలో పూర్తిగా శోకసముద్రంలో మునిగిపోయింది ఎప్పుడూ కూడా గ్రామ సమీపంలో పెద్ద పెద్ద గుంతలు తోవ్వాడం వాటిని వదిలేయడం చేయకుండా ఉండాలి గ్రామ మిగతా 2లో







## నేడు రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయి.. సబ్ రిజిస్ట్రారు శివకుమారి



**పీలేరు మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా పీలేరు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండో శనివారం కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్లు జరపబడునని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా హాలిడే ఫీజు మినహాయిస్తూ కేవలం స్టాంప్ డ్యూటీ ఫీజు రిజిస్ట్రేషన్ లతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కోన సాగనున్నట్లు సబ్ రిజిస్ట్రారు శివ కుమారి తెలిపారు. ఈ అవకాశాన్ని క్రయ విక్రదారులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని రోడ్డు నందు ఉన్న జడ్పీహెచ్ఎస్ స్కూల్ అండ్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సి.రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఈ కళాశాలలో విద్యార్థులకు ఎంపీసీ, సిఈసి గ్రూపులకు విద్యా బోధనను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.విద్యార్థులకు అనుకూలంగా రానున్న సంవత్సరాలలో అన్ని గ్రూపులు నిర్వహించేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కాలేజీలో విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలుంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు రామకృష్ణ యాదవ్, కృష్ణయ్య సుధాకర్ విజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, దశరథ రాజు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ రుణాల మంజూరులో మా మాటే శాసనం

**- హుకుం జారీ చేస్తున్న టిడిపి నాయకులు - బ్యాంకు అధికారులపై తీవ్రఒత్తిడి**

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** కార్పొరేషన్ రుణాల మంజూరులో మా మాటే శాసనమని కూటమి నాయకులు హుకుం జారీ చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే బిసి,కాపు కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల విషయంలో బ్యాంక్ మేనేజర్లని కూటమి నాయకులు ఇబ్బందులు గురిచేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.అసలైన లబ్ధిదారులకు కాకుండా సిబిల్ స్కోర్ లేని వాళ్లకు లోన్ మంజూరు చేయలేమని బ్యాంకు మేనేజర్ తేల్చి చెబుతున్న,అయితే మేము అధికారం పక్షం నాయకులమని రుణాలు ఇచ్చి తీరాలని ఇబ్బందులు పెడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు పేరుకు మాది ప్రజా ప్రభుత్వమని కూటమి నాయకులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అందుకు పరిస్థితి పూర్తిగా అందంగా ఉంది.కొందరి నాయకుల వ్యవహార శైలి వల్ల కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

## విఆర్డిఎస్ సంస్థకు బెస్ట్ సర్వీస్ అవార్డు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** గత ఇరవై ఏళ్లుగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విఆర్డియెస్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాప కుడు సోమలరాజు శివ రాజు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని చిత్తూరు పట్టణంలోని విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన సుమారు 150మంది వివిధ విభాగాల్లో సేవలందించిన సేవా ప్రతినిధులకు శాలువా, జ్ఞాపికతో సత్కరించారు.అందులో భాగంగా అన్నమయ్య జిల్లా నుంచి విఆర్డియెస్ సంస్థకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు లభించింది. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునేందుకు విఆర్డియెస్ సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి ఆ సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డిని ఇంపాక్ట్ నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధులు శాలువా, జ్ఞాపిక, ప్రశంషాపత్రం అందచేశారు. ఈ సందర్బంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు మా సంస్థ అంకిత భావాన్ని గుర్తించి జాతీయ స్థాయి అవార్డు అందచేసిన సోమలరాజు శివరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో సేవా ప్రతినిధులు, ఇంపాక్ట్ నేషనల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలో జాతీయ రహదారిపై రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొత్తలైన్లు ఏర్పాటు మరియు మెయింటైనెన్స్ కారణంగా బురకాయలకోట 132కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామ లక్ష్మణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, బి కొత్తకోట మండలాలలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. విద్యుత్ ఉండదని, వినియోగదారులు గమనించాలని ఏఈ రామ లక్ష్మణ్ కోరారు.

## మైలపల్లి రాచపల్లిలో ముగ్గురు చిన్నారులు మృతి

**(మొదటి పేజీ తరువాయి)** సమీపంలోని ఒక కుంటలో ఆ విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి వెళ్లి అక్కడ ముగ్గురు మునిగిపోవడంతో మండల వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి ఏది ఏమైనప్పటికీ వేసవికాలం సెలవులు పిల్లల పట్ల చాలా జాగ్రత్తగా తల్లిదండ్రులు ఉండాలి అనునిత్యము వారిని గమనించుకుంటూ ఉండాలి ఇలా జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే తరువాత ఎవరు ఏమి చేసినా ఫలితం ఉండదు

## అర్హులైన పేద మైనార్టీలందరికీ ప్రభుత్వ పథకాలు





**(మొదటి పేజీ తరువాయి)**వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలన్నీ వారికి అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో అర్హులైన పేదలకు ఎవరికి ఇల్లు దక్కలేదని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరు ఇల్లు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించడం జరుగుతుంద న్నారు. ఇల్లు లేని నిజమైన పేదలందరికీ ఈ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల సమస్య కూడా పరిష్కరించడం జరుగుతుంద న్నారు. చిన్నమండెం హెడ్ క్వార్టర్ నందు ఉన్న పాత మసీదు నందు చిన్న ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వచ్చే మే, జూన్ మాసంలో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రాయచోటి నియోజకవర్గంలోని హిందూ, ముస్లింలు కలిసిమెలిసి జీవించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం ఈద్గానందు మంత్రి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం

**(మొదటి పేజీ తరువాయి)**తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని 6 గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం ప్రారంభమైంది. ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణంలోని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామ చంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోకంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది.

### వైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవర్ల శోభాయాత్ర

స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర ఆలయం నుండి కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది.
మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్ర వేడుకగా సాగింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్‌లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.

### భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ

కల్యాణవేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులందరికి శ్రీవారి సేవకులు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జే. శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, వై ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.













# బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం

నియోజకవర్గ కో కన్వీనర్



**నందలూరు మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ కేంద్రం ఆదేశాలు, జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్ సూచనల మేరకు పల్లెకు పోదాం/ గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డా. అరిగె రాంప్రసాద్ ఆధ్వర్యంలో పాటూరు పంచాయతీలోని సచివాలయం సిబ్బందితో సమావేశం అయి పింఛన్లు, ఉచిత బియ్యం, ఉపాధి హామీ పథకం తదితర కేంద్ర ప్రభుత్వ సాయంతో నడుస్తోన్న పథకాల వివరాలు పరిశీలించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో పనితీరు, ఎలిమెంటరీ స్కూల్ పిల్లల వసతులు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పై, స్థానిక రామాలయంలో పరిశుభ్రత కార్యక్రమం, పాటూరులోని నందలూరు చెందిన ఆయుష్మాన్ భారత్ సబ్ సెంటర్ పనితీరు, అక్కడి వసతుల, కావలసిన సౌకర్యాల గురించి ఆయా కేంద్రాల్లోని ఉద్యోగస్తులను అడిగి తెలుసుకోవడం జరిగింది. పాటూరు బూత్ కమిటీతో సమావేశం నిర్వహించారు.అదే తరుణంలో భారతదేశ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలె జయంతి సందర్భంగా పూలె కి పూలతో నివాళులు అర్పించడం జరిగింది. పిదప మండల బీజేపీ సీనియర్ నాయకుడు ముంగి సుబ్బరాయుడు ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో స్థానిక బీజేపీ నాయకులు ఏనుగుల బాలాంజ నేయులు, మండల మాజీ కార్యదర్శి మురళి, ప్రస్తుత కార్యదర్శి మహేష్, జయకుమార్ రెడ్డి, రమణ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మండెం నాగేంద్ర, అశోక్ కుమార్, అనిల్, సుబ్బయ్య ఇతర బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.

# విశ్వం కళాశాలలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న అంత ర్జాతీయ సదస్సు ఐసీటీఈఎం -2025 (ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్,టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్) శు క్రవారం ఘనంగా ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముఖ్య అతిథిగా డాక్టర్ ఎ.మురళీ కృష్ణ,డీన్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్లానింగ్),ఐఐటీ తిరుపతి నుండి విచ్చేసి,నూతన విద్యా విధానాలు, శాస్త్రీయ దృష్టికోణం,పరిశోధనలో కొత్తదిశలపై విలువైన అభిప్రాయా లను వెల్లడించారు.అదేవిధంగా డా ఎస్.విశ్వ నాథ రాజు,సీనియర్ ప్రొఫెసర్, జేఎన్టీయు హైదరాబాదు - జగిత్యాల నుండి హాజరై, యువతకు గల శక్తి,భవిష్యత్తు లక్ష్యాలను చేరుకునే విద్యావిధానాల అవసరాన్ని వివరించారు. డా.పి.రాజరాజేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్,కంప్యూటర్ సైన్స్ విభాగం,విట్ తమిళనాడు నుండి విచ్చేసి,విద్యార్థులు పరిశోధన రంగంలో చేసే పాత్ర,ప్రపంచ స్థాయిలో ఉన్న అవకాశాలపై ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి కాన్ఫరెన్స్ జరగటం ఆనందంగా ఉందని,ఇలాంటి కాన్ఫరెన్స్ ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కాన్ఫరెన్స్‌లో దేశం నలుమూలల నుండి వచ్చిన విద్యావేత్తలు,పరిశోధకులు,పీజీ విద్యార్థులు పాల్గొని వివిధ అంశాలపై పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు.ముఖ్యంగా ఎమోషనల్ ఇంటెలిజెన్స్,క్వాంటమ్ ఇంటెలిజెన్స్,సస్టైనబుల్ డెవలప్ మెంట్,డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ తదితర అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించబడ్డాయి.ఈ సదస్సు రెండవ రోజు కూడా మరిన్ని సాంకేతిక సెషన్లు,ప్యానెల్ డిస్కషన్‌లు ఉంటాయని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,వివిధ కళాశాలల నుంచి విచ్చేసిన విద్యావేత్తలు,పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# స్త్రీవిద్య కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కితాబు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కులవివక్ష నిర్మూలన, అంట రానితనం,స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆద్వర్యంలో మదనపల్లె టమాటో మార్కెట్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పిస్తున్నామ న్నారు. సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని,పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం అర్పించే ఘన నివాళి అని వెల్లడిం చారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ బిసి వెలుగు జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతల మీద అలుపెరు గని పోరాటం చేశారని,అణగారిన,అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల



ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని తెలిపారు.పూలే విద్య వివక్ష,పేదరికం,ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కుల,మతరహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు. సమాజం విద్యాపరంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి అవుతుం దని ఆశించారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ పీర్,మహమ్మద్ అలీ,రవి,సోను తదితరులు పాల్గొన్నారు.

# వి.ఆర్.ఓ భరత్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయపు ఏఓకు బి.వై.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ వినతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వి.ఆర్.ఓ భరత్ పై చర్యలు తీసుకోవాలం టూ బహుజన యువసేన ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు ఏవోకు ఫిర్యాదు చేయడం జరిగింది.అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ కొత్తవారి పల్లి పంచాయతీ వి.ఆర్.ఓగా విధులు నిర్వహిస్తున్న భరత్ మదనపల్లె తహసిల్దార్ కార్యాలయంలో ఏళ్ల తరబడి పాతుకపో యారన్నారు.అదేక్రమంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నాడని ఆరోపించారు. అతనిపై శాఖపరమైన విచారణ చేపట్టి వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. గతంలో అంకిశెట్టిపల్లె పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నప్పుడు గ్రామ కంఠం భూములు ఇతరులకు ధారాదత్తం చేశా డంటూ అప్పట్లో ప్రజాసంఘాల నుండి నిర సనలు వెల్లువెత్తుతాయని గుర్తుచేశారు. అలాగే హంద్రీ-నీవా సమ్మర్ స్టోరేజీలో ఇసుక తవ్వకాలు జరిపి లక్షలు అర్జించారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు.బొమ్మనచెరువు పంచాయతీలో విఆర్ఓగా పని చేసేటప్పుడు 22 ఏ నిషేధిత భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి సంబంధిత రైతుల నుంచి లంచాలుతీసుకున్నారంటూవచ్చిన ఆరోపణ లపై అప్పటి తహసిల్దార్ విచారణ నిర్వహిం చడంజరిగిందన్నారు.గతంలోఇక్కడ తాసిల్దా రుగాపనిచేసినఖాజాబీభరత్ ను కలెక్టరేటుకు సరెండర్ చేస్తే తన వద్ద ఉన్నటువంటి ధనం రాజకీయ పలుకుబడితో తిరిగి మదనపల్లెకు పోస్టింగ్‌తెచ్చుకున్నాడనిపేర్కొన్నారు. తహసి ల్దార్‌కార్యాలయంలోఅంతాతానై కొనసాగు తూ పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని పునీత్‌విమర్శలు గుప్పిం చారు.కార్యక్రమం లో బహుజన యువసేన నాయకులు సురేష్,ఆది,శశి కుమార్,హరి, శ్రీనివాసులు,వినయ్,ద్వారకపాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష 21వ తేదీకి మార్పు

ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఈనెల 20న ఆరవ తరగతి విద్యార్థుల ప్రవేశపరీక్ష నిర్వహించాల్సి ఉంది. ఆ రోజున ఈస్టర్ పర్వదిన సందర్భంగా విద్యార్థుల ప్రవేశ పరీక్షను 21వ తేదీ నిర్వహించనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులు ఈ మార్పును గమనించి 21వ తేదీ పరీక్షకు హాజరు కావాలని హాల్ టికెట్లను తమ వెబ్సైట్లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# ఏఈపై దాడికి పాల్పడిన సిబ్బందిపై ఫిర్యాదు

**రాజంపేట మేజర్ న్యూస్:**
రాజంపేట ప్రధాన సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న సౌత్ లైన్ మెన్. రమేష్ బాబు. డివిజన్ ఔవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ ఏ. సతీష్ ఈ ఇద్దరు సిబ్బంది మద్యం సేవించి గురువారం రాత్రి ఏ ఈ. షఫీ పై దాడి చేసిన ఘటనపై, సౌత్ ఏఈ. షఫీ పట్టణ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులోపేర్కొన్న మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, రాత్రి సమయంలో మద్యం సేవించి డ్యూటీ లో ఉన్న సౌత్ లైన్ మెన మరియు కంప్యూటర్ ఆపరేటర్ ను సౌత్ ఏఈ. షఫీ మందలించారు. మద్యం సేవించి డ్యూటీకి రావడం తప్పు కదా అని వారిని అడగగా,వారు అతనిపై తిరగబడి దురుసుగా ప్రవర్తించి దాడి చేయడంతో, భయపడ్డ ఏఈ ఉన్నతాధికారి ఏడీఈ. ఎం. సురేంద్రనాథ్ కి ఫోను ద్వారా సమాచారం అందజేశారు.




ఏడీఈఎం. సురేంద్రనాథ్ అక్కడికి చేరుకోగా ఆయన పై కూడా వారు దురుసుగా ప్రవర్తించడంతో వెంటనే టౌన్ పోలీస్ స్టేషన్ కు ఆయన ఫోన్ చేయడంతో ఇద్దరు పోలీసులువచ్చివారినిమందలించి తీసుకెళ్లి నట్టు తెలిసింది. ఈ సంఘటనపై పట్టణ సీఐ రాజా వివరణ కోరగా, తమకు ఫిర్యాదు అందింది వాస్తవమేనని ప్రభుత్వ ఉద్యోగులు కావున,కోర్టునుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# మదనపల్లెలో బహుజన సేన ఆధ్వర్యంలో మహాసంకల్ప ర్యాలీ





– పూలే ఆశయసాధనకు పునరంకితం కావాలని శ్రీచందు పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అన్నమయ్య జిల్లా,మదనపల్లెలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని మహాసంకల్ప ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మతాలకు,పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేశారని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీచందు తెలియజేశారు.ఈ ర్యాలీ మదనపల్లి కోమటివానిచెరువు కట్టపై నుంచి ప్రారంభమై జ్యోతిరావు పూలే పాటలతో,చైతన్యంతో మదనపల్లి పురవీధుల్లో పయనిచ్చి మార్కెట్ యార్డ్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు సాగింది.ఈ ర్యాలీ పెద్ద ఎత్తున యువకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేశారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మార్కెట్ యార్డ్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం మార్చి 22వ తేదీన పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని అన్ని పార్టీల ఏకగ్రీవం తో తీర్మానం చేసి కేంద్రానికి లేఖ పంపిందని వీరు గుర్తు చేశారు.ఇది మంచి పరిణామమన్నారు. భారతరత్న అవార్డు అందుకోవడానికి ఈ దేశంలో ఈ గౌరవానికి పూలే దంపతులు తప్ప మరొక జంట లేదని వీరు కొనియాడారు.ప్రపంచంలో రెండు శరీరాలు ఒకే మనసుతో జీవితాంతం మానవ మార్పుకు పని చేసిన జంట ఏదైనా ఉందంటే అది పూలే జంట మాత్రమేనని, ఈ దేశంలో వీరి మాదిరి ఏ జంట లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఈ జంటకి ఇచ్చి వారి గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు.దాస్తే చరిత్ర దాగదని భారతరత్న అవార్డు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి ప్రపంచ చరిత్రలో పూలే దంపతులను నిలపాలని వీరు కోరారు.చత్రపతి మహారాజ్ చరిత్ర బయటికి రావడానికి మహాత్మ జ్యోతిరావు పూలే కారణమని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన గురువుగా ఎంచుకోవడానికి మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు చేసిన ఎనలేని మానవీయ కృషియేనని వీరు ఉద్ఘాటించారు.ఈ దేశంలో మహిళ పాఠశాలలకు,మహిళ హక్కులకు,భారత రాజ్యాం గంలో లింగ భేదం లేకుండా సమాన హక్కులు రావడానికి, రాయడానికి స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే దంపతు లేనని వీరు నొక్కి వక్కాణించారు.భారతదేశ సాంఘిక సంస్కరణల ఉద్యమంలో మొదట వీరోచిత పోరాటం చేసినటువంటి గొప్ప వ్యక్తులు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేనని,అందుకు చరిత్ర నిదర్శనమని వీరు గుర్తు చేశారు.భారతదేశానికి గౌరవం దక్కాలన్న మహాత్మ జ్యోతిరావు పూలేకి భారతరత్న ఇవ్వాల్సిందేనని, సిసలైన భారతరత్నం మహాత్మ జ్యోతిరావు పూలేనని,ఈ విషయం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గుర్తించారని, ఈ దేశం గుర్తించడానికి సమయం పట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందు, గిన్నెల మనోహర్ రెడ్డి,ప్రజాకవి పోతుపోలు రెడ్డప్ప, లక్ష్మీనారాయణ (రిటైర్డ్ జైలర్ ) అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మూడే రూపక్ నాయక్, బురుజు లారా,బహుజన సేన బీసీ నాయకులు మల్లీ (కార్స్),కొమ్ము హరిబాబు, రాఘవేంద్ర యాదవ్,నవీన్, సిపిఐ కృష్ణప్ప,సాంబ,కొమ్ము హరిబాబు,జిల్లా మహిళా అధ్యక్షురాలు మేరీ,లక్ష్మి సింగర్,భాను ప్రకాష్ వర్ల,నరేష్ సిద్దిగాల్ల,మావిళ్ళ వెంకటేష్,జెన్నీత్,హరి నాయక్,షాలేం, మహేష్ నాయక్,చిలకవారి పల్లి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే గొప్ప భారతీయ సంఘ సంస్కర్త

– విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలన్న మహనీయుడు – జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నాడు అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘ సంస్కర్త అని, విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండాలన్న మహనీయుడన్నారు. గొప్ప సంఘ సంస్కర్త, విద్యావేత్త మరియు ఆలోచనాపరుడు అయిన జ్యోతిబా పూలేను స్మరించుకుంటున్నా మన్నారు. ఆయన 1827 ఏప్రిల్ 11 వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారన్నారు. ఆయన దళితులు మరియు మహిళల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడారు. అంటరానితనం మరియు కుల వ్యవస్థను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనదన్నారు. మహిళల విద్య కోసం ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. జ్యోతిబా పూలే 'సత్యశోధక్ సమాజ్' అనే సంస్థను స్థాపించి, సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి సమాన హక్కులు కల్పించాలని పోరాడారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే ప్రభుత్వం వ్యవసాయ చట్టంను ఆమోదించిందన్నారు. 1888లో ముంబైలో జరిగిన ఒక భారీ సభలో ఆయనకు మహాత్మ అనే బిరుదును ప్రదానం చేశారన్నారు. ఆయన రాసిన ముఖ్యమైన పుస్తకాలలో గులాంగిరి మరియు 'సార్వజనిక్ సత్య ధర్మ పుస్తక్ ఉన్నాయన్నారు. ఆయన జీవితం మరియు ఆదర్శాలు నేటికీ ఎంతో మందికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ఈ రోజున ఆయన చేసిన గొప్ప కృషిని గుర్తుచేసుకోవడం మనందరి కర్తవ్యం అన్నారు. ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి, ఏఓ , బి.కృష్ణుడు, ఆర్ఐ, యం.పెద్దయ్య. సిసిఎస్ ఎస్ఐ, రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ ఐ లు, బి.అమరనాథ్ రెడ్డి, జి.రవి, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## జిల్లాలో అర్హులందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు



ప్రజాదర్బార్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, మేజర్ న్యూస్:** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనర్హులందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలు ఎవరైతే ఉన్నారో వారందరికీ ఇల్లు, పెన్షన్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవడం జరుగుతుందన్నారు.హౌసింగ్ స్కీమ్ నూతన విధి విధానాల ద్వారా పట్టణ ప్రాంతాలలో ఉన్న వారికి రెండు సెంట్లు, రూరల్ ప్రాంతాల్లో ఉన్న వారికి మూడు సెంట్ల చొప్పున ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల వరకు డబ్బులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడు తుందన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది.



## సీటీఎంలో ఎయిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం

– డాక్టర్ అఫ్జల్ బాషా,డాక్టర్ సుభహానిలచే వైద్యపరీక్షలు – ప్రజల నుండి అనూహ్య స్పందన



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎయిమ్స్ ఆసుపత్రి (పాత కిడ్నీ మల్టీ స్పెషాలిటీ) ఆసుపత్రి వారిచే సిటిఎంలోని ఇండియన్ బ్యాంక్ ఎదురుగా శ్రీ షిరిడిసాయి క్లినిక్ నందు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.బిసి లీడర్ చల్లా నాని,సిటిఎం ఎర్రబల్లి రవీంద్రల సహకారంతో నిర్వహించిన ఈ క్యాంపులో ఎయిమ్స్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అఫ్జల్ బాషా డాక్టర్ సుభహానీల ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. సిటియం పిఎంపి రమాదేవి తరపున కిడ్నీ,ఐ,గైనిక్,జనరల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అఫ్జల్ బాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ఆరోగ్యం పట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు.తరచూ గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలకు హాజరై పరీక్షలు చేయించుకోవాలన్నారు.తమ ఆసుపత్రి ద్వారా ఇప్పటికే పలు వైద్య శిబిరాలు నిర్వహించామని,మున్ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.మా ఆసుపత్రిలో కిడ్నికి సంబం ధించిన జబ్బులకు అతి తక్కువఖర్చుతోఅధునాతనవైద్యం అందించడంజరుగుతోం దన్నారు.ఈ వైద్యశిబిరంలో 200 మం దిపైగా పరీక్షలు చేయించుకున్నారని, అవ సరమైన వారికి ఉచితంగా మందులుపంపిణీచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలందర్, ఈశ్వర్, రెడ్డమ్మ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని రోడ్డు నందు ఉన్న జడ్పీహెచ్ఎస్ స్కూల్ అండ్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సి రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంనుండి ఈకళాశాలలో విద్యార్థులకు ఎంపీసీ సిఈసి గ్రూపులకు విద్యాబోధనను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు అనుకూలంగా రానున్న సంవత్సరాలలో అన్ని గ్రూపులు నిర్వహించేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కాలేజీలో విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలుంటాయని వివరించారు.లెక్చరర్లు రామకృష్ణ యాదవ్, కృష్ణయ్య సుధాకర్ విజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, దశరథ రాజు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ముస్లింలపై ప్రధాని మోడీ కక్షపూరిత ధోరణి విడనాడాలి

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హితవు – వక్ఫ్ సవరణ చట్టంపై కేంద్రం పునరాలోచించాలి – బెంగళూరు బస్టాండులో అఖిలపక్ష పార్టీల శాంతియుత ర్యాలీ







**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ముస్లింలపై ప్రధాని నరేంద్ర మోడీకి ఎందుకు అంత కక్షా అని మదనపల్లి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ సూటిగా ప్రశ్నించారు.కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం బెంగళూరు బస్టాండులో ముస్లింలతో కలిసి వైకాపా,బాస్, కాంగ్రెస్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టి,సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతీయుల గొప్పతనమని ఇక్కడ అన్ని మతాలవారు సమానమేనన్నారు. భారత దేశంలో అన్ని మతాలకు ఒక్కడే చక్రవర్తిని అది ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.అలాంటప్పుడు అన్ని మతాలను సమానంగా చూడాలని,అలా లేనిపక్షంలో చక్రవర్తి పదవికి వారు అనర్హులని విమర్శించారు.140 కోట్ల మంది భారతీయుల్లో 25 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని,వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్రం వక్ఫ్ సవరణ చట్టం తీసుకురావడం దురదృష్టకర మన్నారు.ఇందుకు కూటమిలో భాగస్వామి పార్టీలైన టిడిపి,జనసేన మద్దతు తెలపడం ముస్లిం సమాజం క్షమించదన్నారు.అటు లోక్ సభ,ఇటు రాజ్యసభలలో వైఎస్ఆర్సిపి వక్ఫ్ సవరణ చట్ట బిల్లును వ్యతిరేకించిందన్నారు.ఇకపోతే రాత్రికి రాత్రి రాష్ట్రపతి చేత వక్ఫ్ సవరణ బిల్లును పాస్ చేశారని,ఇది ఆమోదయోగ్యం కాదన్నారు.ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని ఈ బిల్లుపై పునరాలోచించి కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సూచించారు.లేనియెడల అన్ని పార్టీలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్డి సాహెబ్,బాస్ నాయకులు పీటీఎం శివప్రసాద్,సిపిఐ నాయకులు పీ.ఎల్.నరసింహులు, కృష్ణప్ప,సాంబశివ, మురళి,మాజీ ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం,వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ. కరీముల్లా పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం (గావ్ చలో అభియాన్)



పోతుగుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్న్యూస్ :** రాజంపేటలోని రాజంపేటలోని బోయినపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో పల్లెకి పోదాం కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పల్లకి పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, గ్రామంలోని ప్రజల సమస్యల గురించి తెలుసుకోవడం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడం లబ్ధిదారులను గుర్తించడం అలాగే బిజెపి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం దాదాపు 150 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోచేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని వారు నేసిన వస్త్రములకు సరైన గిట్టుబాటు ధర లేదని ఈ ప్రాంతంలో ఒక క్లస్టర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానిక ప్రజలు కోరారు దీన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని వారు అన్నారు ఇప్పటికే ఈ ప్రాంతంలోఎన్ఆర్ఈజీఎస్నిధులుకిందఅనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. గ్రామంలోని వారందరికీ 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు ఆదరణ పథకంలో చేనేత కార్మికులకు చీరలు నేసే మగ్గం ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశంకల్పించాలనివారు కోరారు. పట్టు సబ్సిడీని పునరుద్ధించాలని కోరారు. ప్రతి వీధికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలోబిజెపికిసాన్మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పున్నగాని పాపయ్య, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగలఆదినారాయణ,బిజెపిబూత్కమిటీ నాయకులు పురుషోత్తం, భీమిశెట్టి వెంకటయ్య, జింక వెంకటసుబ్బయ్య, మామిళ్ళ మౌళ, భీమిశెట్టిఆంజనేయులు,వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు రెడ్డప్ప సేవలు మరువలేనివి

ఎస్టీయూ నాయకులు




**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలోని ఎస్టీయూ ఆధ్వర్యంలో మండలంలోని కాలువపల్లె పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన వై. రెడ్డెప్ప కు శుక్రవారం ఎస్టియూ ఉపాధ్యాయ సంఘం తరపున ఆయనను ఘనంగా సత్కరించి,శాలువా,పూలమాల వేసి, జ్ఞాపికను అందజేసి ఆయనకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రెడ్డప్ప సేవలు మరువలేనివి అని,బయాలజీ పాఠాలను సైతం రంగుల ప్రపంచంగా మార్చిన అద్భుతమైన కళాకారుడుగా గుర్తింపుందన్నారు. ఆయన కేవలం ఉపాధ్యాయుడే కాదు, ఒక గొప్ప చిత్రకారుడు, పాఠ్యాంశాలను అత్యంత సులభంగా, ఆసక్తికరంగా విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది. జీవశాస్త్రంలోని క్లిష్టమైన అంశాలను సైతం తన కుంచెతో సృష్టించిన చిత్రాల ద్వారా విద్యార్థుల మదిలో నిలిచేలా చేసేవారు అని అన్నారు.మూడు దశాబ్దాల పాటు విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు మరువ లేనివి. ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పది, ఆయన సహనం, అంకితభావం, విద్యార్థుల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ ఆదర్శనీయం,ఆయన భవిష్యత్తు జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని అన్నారు. ఆయన తన కళా ప్రయాణంలో మరిన్ని శిఖరాలను అధిరోహిం చాలన్నారు. ఉపాధ్యాయుడు రెడ్డప్ప మాట్లాడుతూ ఎస్టీయూ తరపున నాకు ఇంతటి అభిమానం చూపిన అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు పి కృష్ణారెడ్డి,అమర్నాథ్ రెడ్డి, రాజారెడ్డి,రామ కృష్ణ, వెంకటరమణ నాయక్, నాగరాజు, నౌషాద్, ,ఉమ్మడి రమణ, ప్రభాకర్ రెడ్డి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్డిఎస్ సంస్థకు బెస్ట్ సర్వీస్ అవార్డు




**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** గత ఇరవై ఏళ్లుగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విఆర్డియెస్ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థా పకుడు సోమలరాజు శివ రాజు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరిం చుకొని చిత్తూరు పట్టణంలోని విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన సుమారు 150 మంది వివిధ విభాగాల్లో సేవలందించిన సేవా ప్రతినిధులకు శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. అందులో భాగంగా అన్నమయ్య జిల్లా నుంచి విఆర్డియెస్ సంస్థకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు లభించింది. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునేందుకు విఆర్డియెస్ సంస్థ చేస్తున్న సేవలను గుర్తించి ఆ సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డిని ఇంపాక్ట్ నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధులు శాలువా,జ్ఞాపిక, ప్రశంస పత్రం అందచేశారు.ఈసందర్భంగాసురేంద్రారెడ్డి మాటా ్లడుతు మా సంస్థ అంకిత భావాన్ని గుర్తించి జాతీయ స్థాయి అవార్డుఅందచేసిన సోమల రాజు శివరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో మరింత బాధ్యతగా జిల్లా వ్యాప్తంగా మరింత సేవలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ప్రతినిధులు, ఇంపాక్ట్ నేషనల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం

– ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సమసమాజ స్థాపన కోసం పాటుపడిన మహనీయుడు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.శుక్రవారం పూలే 198వ జయంతిని పురస్కరించుకుని టమాట మార్కెట్ యార్డ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్రవర్ణాలు ఆధిపత్యం చెలాయిస్తున్న ఆ రోజుల్లో అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అన్నారు.స్త్రీ విద్యవ్యాప్తి కోసంప్రత్యేకకృషి చేశారని తద్వారా మహిళా అభ్యున్నతికి బాటలు వేశారన్నారు. పూలే దంపతులజీవితంఅందరికీ ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెంరాజశేఖర్,యర్రబల్లి వెంకట రమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప,రాగినేని రఘుపతి నాయుడు,జెసిబివేణు,ముసలికుంట నాగయ్య,బెల్లెరెడ్డిప్రసాద్,పూజారి అంజి,కోళ్లబైలు ఉపసర్పంచ్ శ్రీనాథ్, రామలింగపాల్గొన్నారు.





# మిట్స్ కళాశాలలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

– ముఖ్య అతిథిగా హాజరైన స్ట్రీడొ టెక్నాలిజీస్ సీనియర్ డేటా సైంటిస్ట్ ఎస్.రాజలక్ష్మి




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు శుక్రవారం ఐసిటి అకాడమీ వారి ఆధ్వర్యం లో మైక్రోసాఫ్ట్ అజూర్ ఏఐ ఇంజనీర్ అసోసియేట్ అనే అంశంపై ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.రాజలక్ష్మి, సీనియర్ డేటా సైంటిస్ట్, స్ట్రీడొ టెక్నాలిజీస్ ప్రైవేట్ లిమిటెడ్, వేలూరు హాజర య్యారు. ఈ సంద ర్భంగా రాజలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులు మైక్రోసాఫ్ట్ అజూర్ లోని కాగ్నిటివ్ సర్వీసెస్,కంప్యూటర్ విజన్,నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్,బాట్ సర్వీసెస్ మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాల జీలపై అవగాహన పొందారు. హ్యాండ్స్-ఆన్ సెషన్ల ద్వారా వారు ప్రత్యక్షంగా ప్రాజెక్టులు చేయడం ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని పొందవచ్చున న్నారు. పరిశ్రమలుపరిశోధనలను మార్చడంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)కు పెరుగు తున్న ప్రాముఖ్యతను వివరిం చారు. ముఖ్యంగా హెల్త్‌కేర్ – ఏఐ – ఆధారిత దయాగ్నస్టిక్స్,ప్రిడిక్టివ్ హెల్త్‌కేర్ బయో ఇన్ఫర్మేటిక్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ – ప్రిడిక్టివ్ నిర్వహణ,ప్రాసెస్ ఆప్టిమైజేషన్ ఖర్చు తగ్గింపు, స్మార్ట్ సిటీలు –ఏఐ ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణ ఇంధన సామర్థ్యం,విద్య పరిశోధన – పరిశోధన పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి విద్యారంగంలో ఏఐ/ఎంఎల్ యొక్క ఏకీకరణ, నైపుణ్య అభివృద్ధి అండ్ కెరీర్ వృద్ధి–వేగంగాఅభివృద్ధి చెందుతున్న ఏఐ రంగంలో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం వంటి అంశాలుముఖ్యంగాఈకార్యక్రమంలో వివరించారు. ఇందులోపాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికేట్ పంపిణీచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌సి. యువరాజ్,విభాగాధిపతిడాక్టర్ పద్మ, శాయిూజ్ అహమద్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి

– కీర్తించిన వివిధ సంఘాల నాయకులు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బి.కొత్తకోట మండల బాస్ మరియు బహుజనుల ఆధ్వర్యంలో జ్యోతి చౌక్ నందు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు,బలహీన వర్గాలలో చైతన్యం రావాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని,అణగారిన వర్గాల వికాసం కోసం వారు అవిరళ పోరాటం చేసారని,మహిళా విద్యకై సహకరించారని తెలిపారు. ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. అదేవిధంగా మండల విద్యాశాఖ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రప టానికి ఎంఈఓలు ఆర్.రెడ్ శేఖర్, డి.భీమేశ్వరాచారిలుపూలమాలలువేసినివాళులర్పించారు. సమసమాజ స్థాపన కోసంఆయనచేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బాస్‌సచిన్, సింగన్న,నర్సింహులు,బండిరమణ,సిద్ధప్పనాయుడు, అయూబ్, కుడుము శరత్,మస్తాన్,జయరాం, సొట్ట గంగా, వేణుగోపాల రెడ్డి,చౌడప్ప పాల్గొన్నారు.



# నిరుపేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – రూ.50 లక్షలతో ల్యాబ్ టెక్నీషియన్ భవన నిర్మాణానికి భూమిపూజ




**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** నిమ్మనపల్లె ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు రూ.50 లక్షలతో మంజూరైన ల్యాబ్ టెక్నీషియన్ భవన నిర్మాణానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా శుక్రవారం భూమిపూజ చేశారు. మండలంలోని తెదేపా నాయకులు అధిక సంఖ్యలో చేరుకొని ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. అనంతరం భవన నిర్మాణ భూమి పూజలో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉన్న డాక్టర్లు,వాచ్ మెన్ల సమస్యలపై ఉన్నత అధికారులకు సమాచారం అందించారు. వెంటనే వారు స్పందించి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను నియమిస్తామని తెలిపారు. అనంతరం టిడిటి కళ్యాణమండపం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,మాజీ ఎంపీపీలు రెడ్డెప్ప రెడ్డి,పారిజాత మల్లికార్జున,జిల్లా మాజీ కో–ఆప్షన్ సభ్యులుసుధాకర్ రావు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు సుజాత,దేవేందర్ రెడ్డి,మీడియా కో ఆర్డినేటర్ రాజన్న,సర్పంచులు సుబ్రహ్మణ్యం, రెడ్డెప్ప,శ్రీవాణి, నవీన్,మాజీ సర్పంచులు ఎం.రెడ్డెప్ప, రమణ, రఫీ,ఓబుల్ రెడ్డి,శంకరప్ప, మణి,రెడ్డెప్ప,మహేష్ రెడ్డి,ఓబుల్ రెడ్డి,ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి,ఆర్.ఐ రాంప్రసాద్,ఆర్ అండ్ బి ఎస్ఈఈ అరవింద దేవి,డిఈ సూర్యనారాయణ రెడ్డి,గురవయ్య, ఏపీఎం మురళి,ఏవో రమేష్,ఆర్ డబ్ల్యుసి,హౌసింగ్ ఏఈ,విఆర్వోలు సురేందర్ రెడ్డి ఆరోగ్య కేంద్రం సిబ్బంది సరోజ,కిరణ్ శ్రీనివాసులు,దేవేందర్ కుమార్,సిబ్బంది,తెలుగుదేశం నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో జాతీయ రహదారిపై రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కొత్తలైన్ల ఏర్పాటు మరియు మెయింటైనెన్స్ కారణంగా బురకాయలకోట 132కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామ లక్ష్మణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, బి కొత్తకోట మండలాలలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. విద్యుత్ ఉండదని, వినియోగదారులు గమనించాలని ఏఈ రామ లక్ష్మణ్ కోరారు.

# ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించడంపై ఆక్షేపణ

– పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పలువురు వెల్లడి – పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర కమిటీకి ఫిర్యాదుపై నిర్ణయం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీని 2024లో ప్రారంభించడం జరిగిందని ఆడహక్ బాడి ప్రధాన కార్యదర్శి ఎన్.మునిగోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక సొసైటీ కాలనీలో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక అక్రమాలపై ఆడహక్ బాడి మరియు పార్టీ ప్రతినిధులు సమావేశం జరిగింది. ముని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆంధ్ర పెన్షన్స్ పార్టీ మదనపల్లి ప్రధాన కార్యదర్శి ఎన్.ముని గోపాల కృష్ణ, గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ, ప్రభుత్వ పెన్షనర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు యోగ గురు కృష్ణప్ప, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అసోసియేట్ ప్రెసిడెంట్ సి.ఆర్ శ్రీనివాసులు,పార్టీ కోశాధికారి తిమ్మయ్య, జాయింట్ సెక్రటరీ జగన్ మోహన్,ఉపాధ్యక్షులు శివప్రసాద్ మరియు తిరుపతిరావు,టిఎస్ఏ కృష్ణమూర్తి, నాగరాజ, జె.రెడ్డెప్ప, కరుణాకర్,రాజా,కృష్ణ మూర్తి, భాస్కర్ రెడ్డి,మక్బూల్ బాషా,కృష్ణ కుమార్లు హాజ రయ్యారు. ఈ సందర్భంగా మునిగోపాలకృష్ణ మాట్లా డుతూ ఆడహక్ బాడి అధ్యక్షులు మణికంట నారాయణ ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సభ్యులకి ఎవరికీ సమాచారం ఇవ్వకుండా,కేవలం 12 మంది సభ్యులు హాజరైతే కోరం లేకపోయినా ఎన్నికలు నిర్వహించడాన్ని ఖండించారు. ఇందులో అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకపక్ష నిర్ణయాలపై పార్టీ రాష్ట్ర కమిటీకి పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శికి సమస్యపై విచారించి సమగ్ర నివేదిక అందించాలని సూచించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్ర కమిటీ మదనపల్లికి రావడం జరుగుతుందని అనంతరం మళ్లీ ఆంధ్ర పెన్షన్ పార్టీ మదనపల్లి కమిటీ ఎన్నిక జరుగుతుందని పేర్కొన్నారు. అసోసియేట్ అధ్యక్షులు యోగగురు కృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర పెన్షన్ పార్టీలో పలువురు పెన్షన్లను సభ్యులుగా చేర్పించామని గుర్తు చేశారు. పార్టీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా ఎన్నిక నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కోశాధికారి తిమ్మయ్యమాట్లాడుతూఆడహాక్‌బాడీసభ్యులకు సమాచారం తెలుపకుండాకార్య నిర్వాహక కమిటీ సమావేశం ఏర్పాటు చేయకుండానే దొడ్డిదారిలో ఎన్నికలు నిర్వహించడాన్ని ఖండించారు. సభ్యత్వ రుసుము కింద వసూలు చేసిన మొత్తం బ్యాంకు ఖాతాలో జమ చేయడానికి అధ్యక్షుడు సహకరించ లేదన్నారు. మరికొంత సభ్యత్వ రుసుము, సభ్యత పుస్తకాలు వారి వద్దనే ఉంచుకొవడంపైన,చట్ట విరుద్ధంగాజరిగినకమిటీఎన్నికనుఆక్షేపించారు. అసోసియేట్ ప్రెసిడెంట్ సి.ఆర్.శ్రీనివాసులు మాట్లా డుతూ నూతనకమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడు మణికంఠ నారాయణ వ్యవహార శైలి అభ్యంతరకరమన్నారు. నూతన కమిటీ ఎన్నికను ఎవరు సమర్థించడం లేదన్నారు. ఉపాధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూఆడహక్ బాడిలో ఉపాధ్యక్షులుగా కొనసాగిన తాను కొత్త కమిటీ ఎన్నికల్లో అక్రమాలకు నిరసనగా పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. విశ్రాంత ఉపాధ్యాయులు జి.రెడ్డెప్ప మాట్లాడుతూ సేవా దృక్పథంతో వచ్చే వారి వల్లే ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సభ్యులకు ప్రయోజనం ఉంటుందని,పదవి కాంక్షతో వచ్చేవారివలనపార్టీకి సభ్యులకు నష్టమని పేర్కొన్నారు. ఈ సమావేశంలోఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్యకు పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్త్రీ విద్యకు పాటు పడిన మహనీయుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనిద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్, జేసి, డిఆర్ఓ, అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు ప్రతినిధులు పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షత పై పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించుకుం టున్నామన్నారు. మహిళల అభ్యున్నతి కోసం స్త్రీ విద్యకు పాటు పడిన గొప్ప సంస్కర్త. స్వయంగా తన భార్యకు చదువు చెప్పించి, టీచర్‌గా పని చేయించి బాలికల విద్యకు కృషి చేశారన్నారు. 1850-60 కాలంలోనే బాల్య వివాహాలను ఆయన వ్యతిరేకించారు. కానీ ఈ రోజుల్లో కూడా ఇంకా అక్కడక్కడా బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. ఆ మహనీయుని ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాల్యవివాహాల నిర్మూలనకు మనమందరం కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మనుషులందరూ సమానం కుల పరంగా, మతపరంగా ఎటువంటి విభేదాలు ఉండకూడదని ఆ రోజుల్లోనే ఆయన తన ప్రవర్తన ద్వారా, కార్యక్రమాల ద్వారా సమాజంలో అసమానతల నిర్మూలనకు కృషి చేశారన్నారు. అట్టడుగు వర్గాలు దోపిడీకి గురి కావడం, కుల, మత వర్గ విభేదాలు, దురాచారాలు పోవాలంటే చదువు ఒక్కటే మార్గమని గుర్తించి పత్రిక స్థాపించడం, పాఠశాల ప్రారంభించడం, చదువు చెప్పడం ద్వారా అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మహిళా సాధికారత కొరకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. తద్వారా మహాత్మ అనే బిరుదు పొందారు. రైతు ఎదుర్కొంటున్న దీనస్థితిని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అట్టడుగు, వెనుకబడిన వర్గాల వారందరూ బాగా చదువుకొని, జీవితంలో మంచిగాఎదిగిఅభివృద్ధిచెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. అనంతరం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 707 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున మొత్తంగా రూ.14.14 కోట్ల రాయితీ మెగా చెక్కును కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్. జయసింహ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

